# ఎకానమీ

## లింగ అసమానతలు - రకాలు

**ఆర్థికపరమైన అసమానతలు (Economic Inequalities):**

★ స్త్రీలకు ఆర్థిక విషయాల్లో భాగస్వామ్యం లేకపోవడం అసమానతలకు ప్రధాన కారణం.

★ స్త్రీలు పురుషులతో పాటు అన్ని రకాల పనుల్లో భాగస్వాములైనప్పటికీ సమాన వేతనం అందడంలో అసమానతలు కనిపిస్తున్నాయి.

★ పురుషులు, స్త్రీల Wage Gap Ratio: 1.87

★ స్త్రీలకు కేవలం సూక్ష్మ రుణాలు (Micro – Credit) మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

★ తండ్రి ఆస్తిలో ఇవ్వవలసిన సమాన హక్కు వాటాను పొందడంలో కూడా అసమానతలు కనిపిస్తున్నాయి.

★ ఆస్తి హక్కు భావనను తెలిపే చట్టాలు

1. హిందూ వారసత్వ చట్టం – 1956
2. వివాహితల ఆస్తి హక్కు చట్టం – 1974

★ స్త్రీలకు ఇప్పటికీ సమాన పనికి సమాన వేతనం అందడం లేదు.

★ మార్క్సిస్ట్ భావజాలం ఉన్న కారల్ మార్క్స్, ఎంగెల్స్ ప్రకారం భారతదేశంలోనే కాదు ప్రపంచంలో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ లేదు.

★ 2011 భారత జనాభా లెక్కల ప్రకారం దేశంలో పని చేయగలిగిన వయసులో (15 – 65 సం.) ఉన్న ఆడవాళ్లు 35 కోట్ల మంది.

★ 2010 జాతీయ శాంపిల్ సర్వే (NSS) ప్రకారం 11.2 కోట్ల మంది ఆడవాళ్లు మాత్రమే తమను తాము ఆదాయం కోసం పనిచేసే వారిగా ప్రకటించుకున్నారు.

**సామాజిక అసమానతలు (Social Inequalities):**

భారత సమాజంలో లింగపరమైన అసమానతలు సామాజిక కోణంలో కిందివిధంగా ఉన్నాయి.

1. వరకట్నం
2. మహిళలపై హింస
3. బాలికలు, మహిళల అక్రమ రవాణా
4. పడుపు వృత్తి
5. భ్రూణ హత్యలు
6. లైంగిక దాడులు
7. యాసిడ్ దాడులు
8. గృహహింస
9. జోగినీ వ్యవస్థ
10. దేవదాసి వ్యవస్థ
11. సరోగసి (అద్దె గర్భం)

★ కొండేపూడి నిర్మల 'లేబర్ రూమ్' అనే తన రచనలో గర్భం దాల్చడం, భ్రూణ హత్యల గురించి పేర్కొన్నారు.



R-25-5-18

**ఆరోగ్యపరమైన అసమానతలు:**

★ మహిళలు వివిధ రకాల ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.

1) టీకాలు అందుబాటులో లేకపోవడం

2) 2 సంవత్సరాల వయసున్న వారిలో టీకాల అందుబాటు బాలురలో 45.3%, బాలికల్లో 41.7%.

**విద్యాపరమైన అసమానతలు:**

★ సహస్రాభివృద్ధి లక్ష్యాల (Millennium Development Goals) ప్రకారం 2015 నాటికి లింగ సారూప్యత (Gender parity) సాధించాలి.

★ అమెరికాకు చెందిన వాణిజ్య విభాగం భారత్‌లో చేసిన అధ్యయనం ప్రకారం విద్యాపరమైన అసమానతలకు ప్రధాన కారణాలు:

1. పాఠశాల సదుపాయాలు సరిపోయేంతగా లేకపోవడం
2. మహిళా ఉపాధ్యాయుల కొరత
3. పాఠ్య ప్రణాళికలో లింగ పక్షపాత వైఖరి ప్రదర్శన
4. బాలికల పట్ల తల్లిదండ్రుల పక్షపాత వైఖరి వల్ల స్థూల నమోదు నిష్పత్తి (GER) తగ్గుతుంది. ఇది ప్రాథమిక స్థాయిలో 48.5% గా, ప్రాథమికోన్నత స్థాయిలో 48.1% గా ఉంది.

★ 2011 జనాభా లెక్కల ప్రకారం పురుషుల అక్షరాస్యత రేటు 82.14% కాగా, స్త్రీల అక్షరాస్యత రేటు 65.46% మాత్రమే.

★ మన దేశంలో కేవలం కేరళ, మిజోరం రాష్ట్రాలు మాత్రమే మంచి బాలికా అక్షరాస్యతా రేటును సాధించాయి.

★ మాధ్యమిక విద్య పూర్తి చేసిన బాలికలు మన దేశంలో 26.6% ఉండగా, బాలురు 50.4%.

★ పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్య ప్రపంచ సగటు – 20%

★ ఈ సగటు కంటే తక్కువ ఉన్న దేశాలు:

1. భారత్ (11.27% , 15వ లోక్‌సభ ఆధారంగా)
2. శ్రీలంక (4.89%)
3. అఫ్గనిస్థాన్ (27%, సార్క్ దేశాల్లో మొదటి స్థానం)
4. పాకిస్థాన్ (1.35%)

## లింగ అసమానతలు – కారణాలు (Causes of Gender Inequalities)

★ లింగ అసమానత ప్రపంచవ్యాప్తంగా ఉందని తెలిపింది లోర్బర్.

1. **పితృస్వామ్య సమాజం (Patriarchal Society):**

★ భారత్‌లో కుటుంబ కర్తగా పురుషుడు ఉండటం, అధికార రీత్యా, నాయకత్వ రీత్యా పర్యవేక్షణ పాత్రను పోషించడం, స్త్రీలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం అసమానతకు మౌలిక కారణం.

★ ఈ సమాజంలో తండ్రి నుంచి వారసత్వం కొడుకులకు వస్తుంది.

★ ఈ వ్యవస్థలో తండ్రి బలమైన వ్యక్తిగా ఉంటాడని తెలిపింది సిల్వియా వాల్బి.

★ మనుధర్మ శాస్త్రం ప్రకారం మహిళ పెళ్లికి ముందు తండ్రి, పెళ్లైన తర్వాత భర్త, వృద్ధాప్యంలో లేదా వితంతువుగా ఉన్నప్పుడు కొడుకు సంరక్షణలో ఉండాలి.

2. **పుత్ర ప్రాధాన్యం:**

★ అనాది కాలం నుంచి 'పుత్రుడు నరకం నుంచి రక్షిస్తాడు' అనే నమ్మకం ఆడపిల్లలకు ప్రాధాన్యం తగ్గించింది.

★ వివిధ పండుగలు, పూజల్లో పుత్రుడికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

లింగ సమానత్వం ఎందుకు?

★ **UN గణాంకాల ప్రకారం:** ప్రపంచంలో మొత్తం పని నిర్వహణలో మహిళా భాగస్వామ్యం 2/3వ వంతు.

★ ప్రపంచంలో మొత్తం ఆదాయ సంపాదనలో మహిళా భాగస్వామ్యం 1/10వ వంతు.

★ ప్రపంచంలో మొత్తం నిరక్షరాస్యతలో మహిళా భాగస్వామ్యం 2/3వ వంతు.

★ ప్రపంచంలో మొత్తం ఆస్తులున్న వారిలో మహిళా భాగస్వామ్యం – 1/100వ వంతు.

## రాజ్యాంగపరమైన రక్షణలు (Constitutional Safeguards for Women)

1. **ప్రాథమిక హక్కులు:**

★ ఆర్టికల్ 14 – చట్టం ముందు అందరూ సమానులే.

★ ఆర్టికల్ 15(1): లింగపరంగా ఏ పౌరుడిని, పౌరురాలిని వివక్షతకు లోను చేయవద్దు.

★ ఆర్టికల్ 15(3): రాజ్యం మహిళల కోసం ప్రత్యేక సదుపాయాలను కల్పించవచ్చు.

★ ఆర్టికల్ 16: రాజ్యంలోని ఏ హోదాలోనైనా ఉద్యోగావకాశాల్లో సమానత్వం

★ ఆర్టికల్ 23: వెట్టి చాకిరి, దేవదాసి వ్యవస్థ నిషేధం.

2. **ఆదేశిక సూత్రాలు:**

★ **ఆర్టికల్** 39 (a): మహిళలు, పురుషుల జీవనోపాధి రక్షణలో సమానత్వాన్ని పాటించడానికి రాజ్యం విధానాలను రూపొందించాలి.

★ **ఆర్టికల్** 39(d): స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం.

★ **ఆర్టికల్** 42: మాతా, శిశు సంక్షేమానికి ప్రత్యేక సౌకర్యాల కల్పన. (పని ప్రదేశాల్లో మర్యాదకర పరిస్థితులు)

★ **ఆర్టికల్** 46: విద్యాపరంగా, ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలను సామాజిక దోపిడీ నుంచి రక్షించడం.

★ **ఆర్టికల్** 47: ఆరోగ్యం, పోషక విలువల పెంపుదలపై రాజ్యం కృషి చేస్తుంది.

3. **ప్రాథమిక విధులు:**

★ ఆర్టికల్ 51 A(c): మహిళల గౌరవ మర్యాదలకు భంగం కలిగించకూడదు.

4. **రాజకీయపరమైన రక్షణలు:**

★ **ఆర్టికల్ 243 (D):** స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి (1/3 వంతు).

★ **ఆర్టికల్ 243 (T):** నగరపాలక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి (1/3 వంతు).

## ఐక్యరాజ్య సమితి ప్రపంచ సంఘీభావ ఉద్యమం (UN Global Solidarity Movement)

★ ఇది లింగ సమానత్వం కోసం చేపట్టిన ఉద్యమం.

★ ఐక్యరాజ్య సమితి సాధారణ సభ దీన్ని 2014, సెప్టెంబరు 20న ప్రారంభించింది.

★ దీనికి మరో పేరు 'He for She' ఉద్యమం.

### లింగ అసమానతలు - చట్టాలు

1. సతీ సహగమన నిషేధ చట్టం – 1829
2. వితంతు పునర్వివాహ చట్టం – 1856
3. బాల్య వివాహ నిషేధ చట్టం – 1872

4. బాల్య వివాహాల నిరోధక చట్టం/ శారద చట్టం – 1929
5. ముస్లిం వివాహ రద్దు చట్టం – 1939
6. Immoral Human Traffiking Act – 1956
7. హిందూ వివాహ చట్టం – 1955
8. హిందూ వారసత్వ చట్టం – 1956
9. మాతృత్వ ప్రయోజనాల చట్టం – 1961
10. వరకట్న నిషేధ చట్టం – 1961
11. కుటుంబ న్యాయస్థానాల చట్టం – 1984
12. మహిళల అమర్యాదకర వర్ణన నిరోధక చట్టం – 1986
13. ముస్లిం మహిళల హక్కుల రక్షణ చట్టం – 1986
14. లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం – 1987
15. సతీ సహగమన నిరోధక చట్టం – 1987
16. 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలు – 1993
17. లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం (PCPNDT) – 1994
18. సమాచార సాంకేతిక చట్టం (IT Act) – 2000
19. బాల్య వివాహ నిషేధ చట్టం – 2006
20. లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ నిషేధ చట్టం – 2012

**రచయిత: దాసరి రాజేందర్**